

లలితా కామేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తదితరులు




ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, పాల్గొన్న నాయకులు, ప్రజాప్రతినిధులు

# అమ్మవారి ఆశీస్సులతో అందరూ బాగుండాలి

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మణికొండ, అక్టోబర్ 20: అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో బాగుండాలని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పంచవటిసాయిలక్ష్మి కాలనీలోని లలితా కామేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో చండీయాగ హోమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి ఆశీస్సులతో ప్రజాప్రతినిధిగా సేవా కార్యక్రమాలను చేసుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు. భగవంతుడు కల్పించిన అవకాశాలను ప్రజల దీవెనలతో కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలలో రామసుబ్బారెడ్డి, శిరీష దంపతులు హోమ కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ కె.రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ టి.మల్లేశ్ ముదిరాజు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి.శ్రీరాములు, ఆల్‌కాలనీస్ సమాఖ్య అధ్యక్షుడు సీతారాం దూళిపాళ, స్థానిక బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు పుల్లారావు, జనార్దన్, సురేందర్‌రెడ్డి, వకీల్ నరేందర్, శివయ్య, వెంకటరమణ, శివ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 20: ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సూచించారు. శుక్రవారం శంషాబాద్ మండల ముఖ్యకార్యకర్తలతో తన నివాసంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రైతు బంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, 24 గంటల ఉచిత కరెంట్, కేసీఆర్ కిట్టు, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు తదితర పథకాలతో ప్రజలకు జరిగిన మేలును వివరించాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాలుగోసారి గెలుపుఖాయమని వివరించారు. సమావేశంలో ఎంపీపీ జయమ్మ, జడ్పీటీసీ తన్వి, వైస్ ఎంపీపీ నీలంనాయక్, మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు బుర్కుంట సతీశ్, శ్రావణ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు, నీరటి రాజుముదిరాజ్, దిద్యాల శ్రీనివాస్, సర్పంచ్‌లు దండుఇస్తారి, మాధవి, సతీశ్‌యాదవ్, రమేశ్‌యాదవ్, రాజ్‌కుమార్, దేవానాయక్, రవీందర్‌నాయక్, మాజీ ఎంపీటీసీ మోహన్‌నాయక్, రవీందర్‌నాయక్, రైతు విభాగం అధ్యక్షుడు యాదగిరిరెడ్డి, జుర్కి రమేశ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నీరటి రాజుతో పాటు పలువురు నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.









ప్రొ.జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్ వెంకటరమణ ఆధ్వర్యంలో, పీవీ నర్సింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్ డా.జ్ఞానప్రకాశ్, డీన్ రఘునందన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడారు. – వ్యవసాయ యూనివర్సిటీ, అక్టోబర్ 20



గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఘనంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు బతుకమ్మలతో ఆటాపాటలతో సందడి చేశారు. – మణికొండ, అక్టోబర్ 20







### బతుకమ్మలకు సర్వం సిద్ధం : కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ, అక్టోబర్ 20: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కార్పొరేషన్ పరిధిలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బీజేఎంసీ కమిషనర్ శరత చంద్ర తెలిపారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్‌లను సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ కోసం వచ్చే మహిళలు, ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బతుకమ్మ ఘాట్ల వద్ద ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న శరత్‌చంద్ర

